ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 30.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలు ఈరోజు అమర వీరుల నివాళి దినోత్సవం జరుపుకుంటున్నారు.

2. విమాన సాంకేతికత , తయారీ, నిర్వహణకు మన దేశాన్ని అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతామని పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు.

3. దేశంలో అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు అలుముకోడంతో జనజీవనం ప్రభావితమైంది.

4. WPL క్రికెట్ లో ఈరోజు వడోదరలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ తో తలపడుతుంది.

**REV GANDHI TRIBUTES:**

జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి, అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఈరోజు దేశమంతా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తోంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీ రాజ్‌ఘాట్‌లోని గాంధీ సమాధి వద్ద సర్వ మత ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా గాంధీ స్మారక స్థలంలో పుష్పాంజలి ఘటించారు. ప్రతి సంవత్సరం జనవరి 30న దేశ స్వాతంత్ర్య పోరాటానికి మార్గదర్శకుడైన మహాత్మా గాంధీ జీవితం, వారసత్వాన్ని దేశం

స్మరించుకుంటోంది. ఈ రోజును దేశ స్వాతంత్ర్యం, ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన సమస్త స్వాతంత్ర్య సమరయోధులు, వీరమరణాలు పొందినవారికి నివాళులర్పించే అమరవీరుల దినోత్సవంగా కూడా పాటిస్తారు.

**NSD**

**PM-GANDHI TRIBUTE:**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిపితకు నివాళులు అర్పించారు. సామాజిక మాధ్యమంలో చేసిన ఒక పోస్టులో, అభివృద్ధి చెందిన స్వయం సమృద్ధి భారత లక్ష్యానికి పునాది అయిన స్వదేశీపై బాపూజీ ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. గాంధీజీ వ్యక్తిత్వం, సేవలు దేశ ప్రజలను కర్తవ్య మార్గంలో నడవడానికి ఎల్లప్పుడూ ప్రేరేపిస్తూనే ఉంటాయని మోదీ అన్నారు.

**NSD**

**SHAH - GANDHI TRIBUTE:**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. భాష, ప్రాంతం, కులం వంటి విభేదాలతో విడిపోయిన దేశాన్ని గాంధీజీ ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి విస్తృత రూపం ఇచ్చారని అమిత్ షా అన్నారు. స్వదేశీ, స్వాతంత్ర్యం, పరిశుభ్రతలను ఒకే సూత్రంగా మలిచి మహోన్నత దేశాన్ని ఆవిష్కరించడంలో గాంధీ చేసిన కృషిని కూడా మంత్రి ప్రశంసించారు.

**NSD**

**FINANCE MINISTER-ECONOMIC SURVEY**:

భౌగోళిక, రాజకీయ, విభజన, ఆర్థిక అశాంతితో నిండిన ప్రపంచంలో భారత్ ఒక ఆశా కిరణంగా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనిశ్చితుల మధ్య కూడా భారత ఆర్థిక వ్యవస్థ బలమైన వృద్ధి గమనాన్ని కొనసాగించిందని వెల్లడైందన్నారు. 2025–26 సంవత్సరానికి తొలి ముందస్తు అంచనాల ప్రకారం వాస్తవ జీడీపీ వృద్ధి రేటు 7.4 శాతంగా ఉందని ఆమె తెలిపారు. ఈ ప్రదర్శనతో వరుసగా నాలుగో ఏడాది కూడా భారత్ ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని మరింత పదిలపరుచుకుందని నిర్మలా సీతారామన్ అన్నారు.

**NSD**

**SHIVRAJ- SURVEY:**

ఆర్థిక సర్వే 2025–26 దేశ అభివృద్ధి ప్రయాణం సమగ్రంగా సుస్థిరంగా కొనసాగుతోందని స్పష్టంగా చూపుతోందని వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీ లోని తన నివాసంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడిన చౌహాన్, ఈ సర్వే కేవలం గణాంకాలు ఏకరువు పెట్టడం మాత్రమే కాకుండా, ప్రభుత్వ ప్రయత్నాలు అంకితభావాన్ని ప్రతిబింబించే అద్దంలాంటిదని తెలిపారు. వ్యవసాయం గ్రామీణ రంగమే దేశ వృద్ధికి చోదక శక్తి వంటిదని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల్లో దేశంలో వ్యవసాయ వృద్ధి రేటు 4.4 శాతంగా నమోదైందని మంత్రి వెల్లడించారు.

BYTE- SHIVRAJ SINGH CHOUHAN

**NSD**

**CHHATTISGARH-MAOISTS:**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఈరోజు నలుగురు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు మహిళా కేడర్లు కూడా ఉన్నారు. వీరిపై మొత్తం ఎనిమిది లక్షల రూపాయల బహుమతి ప్రకటించబడింది. సుక్మా జిల్లా కేంద్రంలో బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పి, సుక్మా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చౌహాన్‌తో పాటు ఇతర ఉన్నత స్థాయి భద్రతా బలగాల అధికారులు హాజరైన కార్యక్రమంలో, మావోయిస్టులు ఆయుధాలు అప్పగించారు. ఈ మావోయిస్టులు జిల్లాలోని గొల్లపల్లి, కొంటా కిస్తారం ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్నారు.

**NSD**

**WINGS INDIA – NAIDU**

**వింగ్స్ ఇండియా 2026** సదస్సులో కేంద్ర పౌర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు దేశ వైమానిక-అంతరిక్ష రంగ భవిష్యత్తుపై ధైర్యమైన దృష్టిని వెల్లడించారు. హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియాలో నిన్న మాట్లాడుతూ , విమానయాన సేవలకు కేవలం ప్రధాన వినియోగదారుడిగా ఉండటాన్ని మించి భారత్ ఆశయాలు మరింత విస్తరించాయని పేర్కొన్నారు. విమానాల రూపకల్పన, తయారీ, ఆర్థిక వనరుల సమీకరణ, నిర్వహణ-మరమ్మత్తులు వంటి అన్ని రంగాల్లో భారత్‌ను సమగ్ర కేంద్రంగా మార్చేందుకు జాతీయ స్థాయిలో కట్టుబడి ఉన్నామని మంత్రి

ప్రకటించారు. ఇది ఎన్నాళ్లుగానో ఉన్న పారిశ్రామిక అడ్డంకిని అధిగమించే దిశలో కీలకమైన అడుగని ఆయన అన్నారు. విమానయాన రంగం అభివృద్ధికి విడివిడిగా చేసే ప్రయత్నాలకన్నా సానుకూలమైన సమగ్ర వాతావరణం అవసరమని నాయుడు స్పష్టం చేశారు. దేశ యువ జనాభా, అత్యధిక సంఖ్యలో ఉన్న మధ్యతరగతి వారు ఈ డిమాండ్‌ను ముందుకు నడిపించే ప్రధాన శక్తులని ఆయన పేర్కొన్నారు. దేశీయ తయారీలో గతంలో ఎదురైన సవాళ్లను గుర్తు చేసినప్పటికీ, ఇటీవలి కాలంలో స్వదేశీ తయారీలో గణనీయమైన పురోగతి సాధించామని, దాంతో అంతర్జాతీయ సమాజం ఇప్పుడు భారత్‌ను విశ్వసనీయ గ్లోబల్ తయారీ కేంద్రంగా చూస్తోందని ఆయన తెలిపారు.ఉడాన్ పథకం ద్వారా దాదాపు 100 విమానాశ్రయాలను కార్యకలాపాల్లోకి తీసుకువచ్చామని, దీని వల్ల కోట్లాది ప్రయాణికులకు ప్రయోజనం కలిగిందని ఆయన చెప్పారు. కొత్త కార్యక్రమం ద్వారా మూడేళ్లలో 120 గమ్యస్థానాలను అనుసంధానించి 4 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించాలన్న లక్ష్యముందని తెలిపారు.

బైట్ ... రామ్మోహన్ నాయుడు

**NSD**

**MEA-ARAB MINISTERS MEET:**

రెండవ భారత్–అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి ముందుగా సోమాలియా విదేశాంగ అంతర్జాతీయ సహకార మంత్రి అబ్దిసలామ్ అబ్దీ అలీ న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఆయన పర్యటన భారత్–సోమాలియా మధ్య ఉన్న స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**AMIT SHAH - ASSAM VISIT:**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నిమిత్తం నిన్న రాత్రి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన వివిధ జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి, కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. డిబ్రూగఢ్‌లో అస్సాం అసెంబ్లీ రెండో భవనం, ఎమ్మెల్యే హాస్టల్ వన్యప్రాణుల ఆరోగ్యం పరిశోధనా సంస్థకు అమిత్ షా శంకుస్థాపన

చేయనున్నారు. అలాగే, డిబ్రూగఢ్‌లో నిర్మించనున్న 35 వేల మంది సామర్థ్యం గల అత్యాధునిక స్టేడియం తొలి దశను ఆయన ప్రారంభించి, స్టేడియం రెండో దశకు శంకుస్థాపన చేయనున్నారు. అస్సాంలో తన కార్యక్రమాలు పూర్తిచేసిన అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు సాయంత్రం 7 గంటలకు పశ్చిమ బెంగాల్‌కు బయలుదేరనున్నారు.

**NSD**

**EVE. IMD-WEATHER**:

దేశంలో అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు అలుముకోడంతో జనజీవనం ప్రభావితమైంది.

హర్యానా, చండీగఢ్, ఢిల్లీ పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాల్లో చలిగాలులు వీచే అవకాశముందని భారత వాతావరణ శాఖ ( IMD) అంచనా వేసింది. ఈరోజు బిహార్ , ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ పశ్చిమ మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశముంది.

**NSD**

**క్రికెట్ – డబ్ల్యూపీఎల్:**

మహిళల ప్రీమియర్ లీగ్ ( డబ్ల్యూపీఎల్) క్రికెట్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, నిన్న రాత్రి గుజరాత్‌లోని కోటంబి వడోదర అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో యూపీ వారియర్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ రోజు గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్‌తో వడోదరలోని కోటంబి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో తలపడనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7.30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**BS DP-I 30.01.26**

**REV GANDHI TRIBUTES**

The Nation is paying homage **to the Father of the Nation** Mahatma Gandhi on his 78th Death Anniversary and Martyr's Day today. On this occasion, a Sarva-Dharma Prarthana has been organized at Gandhi Samadhi, Rajghat in New Delhi.

**President Droupadi Murmu visited Rajghat and offered tributes to Mahatma Gandhi. Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi also paid floral tributes to Mahatma Gandhi at his memorial.**

Every year on 30th January, the nation honours the life and legacy of Mahatma Gandhi, who was the guiding light of the country's struggle for

independence. This day is also observed as Martyrs’ Day or Shaheed Diwas, to pay tribute to all freedom fighters and martyrs who laid down their lives for country's independence and unity.

**<><><>PRIYA/ANAND/1128**

**SHUKLA DP-1 30.01.2026**

**PM-GANDHI TRIBUTE**

Prime Minister Narendra Modi today offered tribute to Father of the Nation, Mahatma Gandhi, on his death anniversary. In a social media post, the Prime Minister said revered Bapu always laid strong emphasis on Swadeshi, which is also a fundamental pillar of the resolve for a developed and self-reliant India. Mr Modi added, Gandhi’s personality and work will forever continue to inspire the people of the country to walk the path of duty.

**<><>RISHU/0902**

**BS DP-1**
**30.01.2026**

**SHAH - GANDHI TRIBUTE**

Home Minister Amit Shah today paid tribute to father of the nation Mahatma Gandhi on his death anniversary. In a social media post, Mr Shah said that revered Bapu united the nation which was divided by language, region, and caste and gave the freedom movement its vast expanse. The Minister also lauded Gandhi's contribution in envisioning a glorious country by weaving together Swadeshi, independence, and cleanliness into a single thread.

**<><>VISHNU/ROHAN/1100HRS**

**BS:: KAMINI DP-I**
**30.01.2026**

**CHHATTISGARH-MAOISTS**

In Chhattisgarh, four Maoists surrendered today in Sukma district. The surrendered Maoists include two women cadres. A total reward of eight lakh rupees had been declared on them. The Maoists laid down their arms at a programme organised at the Sukma district headquarters in the presence of Bastar Range Inspector General of Police Sundarraj P, Sukma Superintendent of Police Kiran Chouhan, and other senior security force officials. During the surrender, the Maoists handed over four weapons, including an SLR, to the police. These Maoists were active in the Gollapalli, Konta and Kistaram areas of the district.

**<><><>**

**Vikalp Shukla/RAIPUR/MAIL/1130 HRS**

**BS DP-I 30.01.2026**

**MEA-ARAB MINISTERS MEET**

Minister of Foreign Affairs and International Cooperation of Somalia Abdisalam Abdi Ali has arrived in New Delhi ahead of the second India Arab Foreign Ministers' Meeting. Ministry of External Affairs said that his visit will further deepen the cordial bilateral relations between India and Somalia.

**<><>VISHNU/RISHU/1058**

**SHUKLA::ANJALI MP-I 30.01.2026**

**AMIT SHAH - ASSAM VISIT**

Union Home Minister Amit Shah reached Dibrugarh last night on a two-day visit to Assam. Mr Shah will lay foundation stone and inaugurate development projects in the districts. More from our correspondent:

**[V/C - AMINUL]**

***Union Home Minister Amit Shah is scheduled to lay the foundation stone of the second complex of the Assam Assembly, MLA Hostel and the Institute of Wildlife Health and Research in Dibrugarh. The Minister will also inaugurate the first phase of an ultra-modern, 35,000-capacity stadium at Dibrugarh and lay the foundation stone for the second phase of the stadium. Mr. Shah***

***will fly to the neighboring Dhemaji district to attend the 10th Mising Youth Festival. Later in the day, he will hold a discussion with party members at the State BJP headquarter in Guwahati. The Union Home Minister will depart for West Bengal toady at 7 pm after completing his engagements in Assam.***

**AMINUL/ASSAM/MAIL/0745**

**SHIVRAJ- SURVEY**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today said that the Economic Survey 2025-26 clearly shows that country's development journey is inclusive and sustainable. Addressing the media at his residence in New Delhi, Mr Chouhan said that the survey is not merely a compilation of statistics, but a mirror of government's effort and its commitment. He said that agriculture and the rural sector are the engine of the country's growth. The Minister highlighted that the agricultural growth rate in the country over the last 5 years has been 4.4 percent. Mentioning various schemes under the leadership of Prime Minister Narendra Modi, he stated that the Government is carrying forward the pledge of Antyodaya and the resolution of a Viksit Bharat.

**BYTE- SHIVRAJ SINGH CHOUHAN**

**FINANCE MINISTER-ECONOMIC SURVEY**

Finance Minister Nirmala Sitharaman said that India stands as a global bright spot in a world defined by geopolitical fragmentation and economic turbulence. In a social media post, the Finance Minister highlighted that the Economic Survey tabled today mentions that amidst global uncertainties, the Indian economy has maintained robust momentum, with the First Advance Estimates placing real GDP growth at 7.4 percent for 2025-26. She stated that this performance reaffirms India's status as the fastest-growing major economy for the fourth consecutive year. Ms Sitharaman said that India's macroeconomic fundamentals are stronger than ever under the leadership of Prime Minister Narendra Modi. She added that the government has successfully navigated global headwinds to place India on a high-growth trajectory, improving the potential GDP growth to 7 percent.

**EVE. IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold waves in parts of Haryana, Chandigarh, Delhi and Punjab tomorrow. According to IMD, dense fog-like conditions are expected at isolated places over Bihar, Chhattisgarh, Himachal Pradesh, Odisha, Rajasthan, Sub Himalayan West Bengal, Sikkim, Uttarakhand, Uttar Pradesh and West Madhya Pradesh tomorrow. The weather agency has said that there will be a gradual fall of temperature by two to three degree celsius during the next 2 days in central parts of the country.

**CRICKET - WPL**

In the Women's Premier League (WPL) Cricket, riding on the strong opening partnership of 108 runs by skipper Smriti Mandhana and Grace Harris, Royal Challengers Bengaluru defeated UP Warriors by 8 wickets at Vadodara International Cricket Stadium in Kotambi, Gujarat last night. Today, Gujarat Giants will take on Mumbai Indians at Vadodara International Cricket Stadium in Kotambi, Gujarat. The match will start at 7.30 PM.